క్లుప్తంగా

సంచార జాతులను ప్రత్యేకంగా గుర్తించాలి



సంచార జాతుల ప్రజలతో జీవానందం

రాయచోటి టౌన్ : భారతదేశ స్వాతంత్య్రం కోసం పోరాడిన వారిలో సంచార జాతులు ముందు వరుసలో ఉంటారని ఏపీ వడ్డెర మేధావుల ఫోరం రాష్ట్ర కన్వీనర్ కె.జీవానందం పేర్కొన్నారు. ఆదివారం విలేకర్లతో మాట్లాడుతూ బ్రిటీషర్ల చెర నుంచి దేశ విముక్తి కోసం సంచార జీవులు ఎంతో పోరాడారన్నారు. సంచార జాతులను అణచివేసేందుకు 1871 ఆగస్టు 31వ తేదిన నేరతెగల చట్టాన్ని తీసుకొచ్చి, వారిని నేరస్తులుగా, దోపిడీదారులుగా ముద్రవేసిందన్నారు. ఆనాటి సంచార జాతులు గంగిరెద్దుల ఆట, బుర్రకథలు, హరికథలు, డప్పు వాయిద్యాలు వంటి కళలను ప్రదర్శించేవారన్నారు. కానీ అలాంటి కళలు నేటి తరంలో అంతరించిపోతున్నాయని చెప్పారు. కళలను కాపాడే సంచార జాతులను ప్రభుత్వం ప్రత్యేకంగా గుర్తించాలని డిమాండ్ చేశారు.

తైక్వాండో పోటీలలో సత్తా



సాధించిన పతకాలతో విద్యార్థులు

నందలూరు : రైల్వేకోడూరు పట్టణంలో ఆదివారం నిర్వహించిన రాయలసీమ స్థాయి తైక్వాండో చాంపియన్‌షిప్ పోటీలలో నందలూరు విజ్‌డమ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ చాటి బంగారు బహుమతులను గెలుచుకున్నారు. ఈ పోటీలలో అన్నమయ్య, తిరుపతి, కడప జిల్లా నుంచి తైక్వాండో విద్యార్థులు పాల్గొన్నారు. విజ్‌డమ్ పాఠశాల నుంచి పది మంది విద్యార్థులు పాల్గొన్నారు. వారిలో వలిమి మనోజ్ఞ, ఎంబలూరు విశిష్ట దేవాంక్, మోక్షిత్, నిర్వాన్ నందన్, గగన దీపిక, తసిఫా బంగారు పతకాలు సాధించారు. భువన్, షహనాజ్, సమీనా, సాజిద్ రజక పతకాలు సాధించారు. ప్రతిభ చాటిన విద్యార్థులను పాఠశాల కరెస్పాండెంట్ వలిమి రాధ అభినందించారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో పతకాలు సాధించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కోచ్ సుధాకర్ పాల్గొన్నారు.

పరామర్శ

నందలూరు : మండలంలోని పొత్తపికి చెందిన శేషారెడ్డి కుమారుడు గోనుకుంట రామసుబ్బారెడ్డి చనిపోయిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆకేపాటి అమరనాథరెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట మండల కన్వీనర్ సిద్దవరం గోపిరెడ్డి, వైఎస్‌ఆర్‌సీపీ నాయకులు గుండు మల్లికార్జునరెడ్డి, భాస్కర్‌యాదవ్, శేషారెడ్డి, ఎంపీటీసీ చంద్ర, సర్పంచ్ విజయ్‌కుమార్, మోహన్‌రెడ్డి, రమణారెడ్డి, వెంకటరెడ్డి, వీరారెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి, గంగినాయుడు, మాజీ ఎంపీటీసీ యల్లయ్య, కడప రమణ, శంకర్, కడప హరి, వెంకటయ్య, శివ, పెంచలయ్య, చింతకాయల పెద్ద యల్లయ్య, చిన్న యల్లయ్య, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రూ.25 లక్షల ఆరోగ్య బీమాను అమలు చేయండి



జతిన్

చిట్వేలి : పేద, మధ్య తరగతి కుటుంబాలకు రూ. 25 లక్షల ఆరోగ్య బీమాను అమలులోకి తీసుకురావాలని ఏపీ రైతు సంఘం నాయకులు మలిశెట్టి జతిన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఆదివారం చిట్వేలిలో వారు విలేకరులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా కూటమి పార్టీలు విడుదల చేసిన మేనిఫెస్టోలో ప్రతి పేద, మధ్య తరగతి కుటుంబాలకు రూ. 25 లక్షలు బీమా ఇస్తామని చెప్పడం జరిగిందన్నారు. ఇచ్చిన హామీని అమలుపరిచి ఆ కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. అలాగే క్యాన్సర్ వంటి రోగాలకు రూ. 25 లక్షలు సరిపోవని, అటువంటి వాటికి ప్రభుత్వం పెద్దమనసు మంచి నిర్ణయం తీసుకోవాలని ఆయన విన్నవించారు.

సమాజ సేవతోనే సంతృప్తి

రాయచోటి టౌన్ : సమాజ సేవతోనే సంతృప్తి లభిస్తుందని వాటర్ షెడ్ జేఈ నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి ప్రతిభ జూనియర్ కళాశాల ఆవరణలో మానవత సంస్థ చైర్మన్ అరమాటి శివగంగిరెడ్డి ఆధ్వర్యంలో అధ్యక్షులు అంకం జయచంద్రారెడ్డి నెలవారీ కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానికి వాటర్‌షెడ్ జేఈ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. మానవత సంస్థ అనేక సమాజసేవ కార్యక్రమాలు అనేకం చేపట్టిందన్నారు. అనంతరం సేవ కార్యక్రమాల నిర్వహణకు సహకరించిన వారిని సత్కరించారు. కార్యక్రమంలో సందీప్, వెంకట్రామిరెడ్డి, ఆనందరెడ్డి, తిరుపతి కో–చైర్మన్ మాధవయ్య పాల్గొన్నారు.

ఫ్రీజర్ బాక్స్ వితరణ

సుండుపల్లె : మండల పరిధిలోని ముడుంపాడు కురవపల్లెకు చెందిన విశ్రాంత అధ్యాపకులు స్వర్గీయ కసిరెడ్డి ఆనందరెడ్డి జ్ఞాపకార్థం ఆయన సతీమణి విమలమ్మ, కుమారుడు రఘువీరారెడ్డి ఆదివారం మానవత నెలవారీ సమావేశంలో దాదాపు లక్ష రూపాయలు విలువ చేసే బాడీ ఫ్రీజర్ బాక్స్‌ను, బాక్స్ నిర్వహణ కోసం రూ.10 వేలను సంస్థ కార్యవర్గ సభ్యులకు అందజేశారు.

వెళ్లి రావయ్యా.. మా బొజ్జ గణపయ్యా

- వేడుకగా నిమజ్జన ఉత్సవం
- గంగ ఒడికి చేరిన వందలాది గణేష్ విగ్రహాలు
- అలంరించిన బాణసంచా పేలుళ్లు, సాంస్కృతిక కార్యక్రమాలు

ఐదు రోజుల పాటు భక్తుల విశేష పూజలందుకున్న గణేషుడు గంగమ్మ ఒడికి వడివడిగా చేరుకుంటున్నాడు. ఆదివారం అన్ని ప్రాంతాల్లో వినాయక విగ్రహాల నిమజ్జన వేడుక శోభాయాత్రను తలపించింది. చిన్నారుల కేరింతలు, మహిళల ఆనందోత్సాహాలు, యువకుల డీజే స్టెపుల నడుము ఆద్యంతం సంబరాల నడుమ సాగింది. అలానే పెద్దఎత్తున బాణసంచా పేలుళ్లు, డప్పువాయిద్యాలు, సౌండ్ సిస్టమ్‌లతో నిమజ్జన వేడుక అంబరాన్ని అంటింది. సిద్దవటం పెన్నా హైలెవల్ వంతెన వద్ద నిమజ్జనానికి పెద్దసంఖ్యలో విగ్రహాలు బారులుతీరాయి. రాజంపేటలో ప్రధాన కూడళ్లలో విగ్రహాలను చూడటానికి ప్రజలు భారీగా తరలివచ్చారు. కాగా అన్ని ప్రాంతాల్లో జరిగిన నిమజ్జన వేడుకకు అటు పోలీసులు పటిష్ట బందోబస్తు కల్పించగా, వైద్యాధికారులు, సిబ్బంది వైద్య శిబిరాలను ఏర్పాటు చేశారు.

– సాక్షి, నెట్‌వర్క్



పెనగలూరు: గుంజననదిలో గౌరీ తనయుడి నిమజ్జనం



సిద్దవటం: ఎగువపేటలో ఆకట్టుకున్న చెక్కభజనలు



రాజంపేట రూరల్: మహిళా భక్తులతో ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథరెడ్డి



లక్కిరెడ్డిపల్లె: చౌటుపల్లి వినాయక నిమజ్జన ఊరేగింపు కార్యక్రమంలో శ్రీకాంత్‌రెడ్డి తదితరులు



వీరబల్లి: భక్తులకు అన్నదానం చేస్తున్న మాజీ ఎంపీపీ గాలివీటి విజయభాస్కర్ రెడ్డి



చిట్వేలి: నిమజ్జనానికి తరలిపోతున్న వినాయకుడు



రాజంపేట టౌన్: సరస్వతీపురంలో గణనాథుడి శోభాయాత్ర



చిన్నమండెం: నిమజ్జనానికి ఆర్‌అండ్‌ఆర్ కాలనీ వినాయకుడు



సిద్దవటం: పెన్నా వంతెన వద్ద నిమజ్జనానికి తరలివచ్చిన విగ్రహాలు



సంబేపల్లె మండలం పెద్దజంగంపల్లె పాతపల్లెలో..



ఓబులవారిపల్లె: నిమజ్జన ఊరేగింపులో పాల్గొన్న యువకులు



నందలూరు: నిమజ్జనానికి తరలివెళ్తున్న గణనాథుడు



రాయచోటి జగదాంబ సెంటర్: పోలీస్‌స్టేషన్ వద్ద అన్నదానం

ప్రజలందరినీ కటాక్షించు గంగమ్మా



లక్కిరెడ్డిపల్లె: గంగమ్మ సన్నిధిలో శ్రీకాంత్‌రెడ్డి, మద్దిరేవుల, మండల నాయకులు

లక్కిరెడ్డిపల్లి : గంగమ్మ తల్లి కరుణాకటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని అనంతపురం గంగమ్మకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం మండలంలోని అనంతపురం గ్రామంలో వెలసిన శ్రీ అనంతపురం గంగమ్మ దేవత ఆలయం వద్ద అమెరికాలో స్థిరపడ్డ గున్నికుంట్లకు చెందిన దండు శేఖర్ రెడ్డి ఇచ్చిన విందు కార్యక్రమానికి స్థానిక ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి, స్థానిక సర్పంచ్ వెంకటనారాయణ రెడ్డితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆలయ సిబ్బంది, పూజారులు వారికి అమ్మవారి దర్శనాన్ని కల్పించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం వారిని దుశ్శాలువాలతో సత్కరించి పూలమాలలతో సన్మానించారు. అనంతరం శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ గంగమ్మ తల్లి ఆశీస్సులు ఈ ప్రాంత ప్రజలకు ఎల్లవేళలా ఉండాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు జగన్‌మోహన్ రెడ్డి, శంకర్ నాయుడు, మాజీ సర్పంచ్ భువనేశ్వర్ రెడ్డి, మైనార్టీ నాయకులు చాన్ బాషా, జాకీర్, బాబ్జాన్, వైఎస్సార్‌సీపీ నాయకులు సిద్దారెడ్డి, సాయిరెడ్డి, మహేష్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పుట్టినరోజు వేడుకలో శ్రీకాంత్‌రెడ్డి

రామాపురం (రాయచోటి జగదాంబసెంటర్) : రామాపురం మండలం బండపల్లె గ్రామ ఉపసర్పంచ్ రాజశేఖర్‌రెడ్డి మనుమడి పుట్టినరోజు వేడుకలో వైఎస్‌ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఇలాంటి పుట్టినరోజు వేడుకలను మరెన్నో జరుపుకోవాలని చిన్నారిని ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్‌రెడ్డి, వైస్ ఎంపీపీ రవిశంకర్‌రెడ్డి, నాయకులు యర్రప్పరెడ్డి బ్రహ్మానందరెడ్డి, వెంకటనారాయణరెడ్డి, శంకర్‌నాయుడు, జగన్‌మోహన్‌రెడ్డి, సిద్దారెడ్డి, లక్ష్మీరెడ్డిలు పాల్గొన్నారు.

వేణుగోపాల్‌రెడ్డికి శ్రీకాంత్‌రెడ్డి ఘన నివాళి



ఆవుల కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే గడికోట శ్రీకాంత్‌రెడ్డి

సంబేపల్లె : వైఎస్‌ఆర్‌సీపీ సీనియర్ నాయకుడు, దేవపట్ల సర్పంచ్ ఆవుల వేణుగోపాల్‌రెడ్డి మృతి వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీకి తీరనిలోటని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి పేర్కొన్నారు. ఇటీవల వేణుగోపాల్‌రెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న శ్రీకాంత్‌రెడ్డి ఆదివారం దేవటపల్లె గ్రామం ఆవులవాండ్లపల్లెకు చేరుకొని ఆవుల వేణుగోపాల్‌రెడ్డి మృతిపై సంతాపం వ్యక్తం చేశారు. వేణుగోపాల్‌రెడ్డి వైఎస్‌ఆర్‌సీపీకి, పేద ప్రజలకు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం కుటుంబసభ్యులు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్‌రెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, మల్లికార్జునరెడ్డిలను ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ వెంకట్రామిరెడ్డి, వి.వి.ప్రతాప్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా లడ్డూ వేలంపాట



ఓబులవారిపల్లె: లడ్డూతో సర్పంచ్ జయపాల్ రెడ్డి



పుల్లంపేట: లడ్డూను కైవసం చేసుకున్న రామకిషోర్‌రెడ్డి దంపతులు



సుండుపల్లె మండలం అగ్రహారంలో..



రాజంపేట రూరల్: ఎంజీ పురంలో లడ్డూను దక్కించుకున్న రమణయ్య

పెనగలూరు : మండల కేంద్రంలోని పి.కొత్తపల్లి వినాయక మండపం వద్ద లడ్డూ వేలంలో రూ.1,55,000లు పలికింది. కొత్తపల్లి గ్రామానికి చెందిన రత్నాకర్ రెడ్డి తాపేశ్వరం నుంచి ప్రత్యేకంగా వంద కేజీల లడ్డూను స్వామివారికి చేయించాడు. వేలంపాటలో కొత్తపల్లికి చెందిన విశ్వనాథ రెడ్డి రూ.1,55,000లకు లడ్డూ ప్రసాదాన్ని దక్కించుకున్నాడు.

వీరబల్లిలో రూ.లక్షా 36వేలు

వీరబల్లి : పెద్దివీడు కొత్తపల్లిలో జరిగిన లడ్డూ వేలంపాట రూ. లక్షా 36వేలకు తాటిగుట్ల వెంకట సుబ్బారెడ్డి పాడి లడ్డూను దక్కించుకున్నారు. అలాగే అదే గ్రామానికి చెందిన తాటిగుట్ల రెడ్డి ప్రతాప్ రెడ్డి వినాయకుని కలశం, పండ్లు, కుంకుమను వేలంపాటలో రూ.34 వేలకు పొందారు.

రూ.70 వేలు పలికిన వినాయకుని లడ్డూ

సుండుపల్లె : మండల పరిధిలోని అగ్రహారంలో వినాయకుని మండపం వద్ద లడ్డూ, కలశం టెంకాయ, రూపాయి బిళ్ల వేలంపాట నిర్వహించారు. ఇందులో లడ్డూను అగ్రహారానికి చెందిన పూలశెట్టి కౌసల్య రూ.70 వేలకు దక్కించుకుంది. కలశం టెంకాయ గుత్తికొండ సుబ్బరాయుడు రూ.25 వేలకు, రూపాయి బిళ్ల సానిపాయి రామచంద్ర రూ.12 వేలకు దక్కించుకున్నట్లు ఉత్సవ కమిటీ సభ్యులు తెలిపారు.

నందలూరులో రూ.70,500

నందలూరు : నాగిరెడ్డిపల్లె పంచాయతీ గొల్లపల్లి గ్రామంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన లడ్డూ వేలంలో రూ.70,500 ధర పలికింది. అదే గ్రామానికి చెందిన సంపతి గిరిబాబు వేలంలో లడ్డూను దక్కించుకున్నారు.

పుల్లంపేటలో రికార్డుస్థాయి ధర

పుల్లంపేట : మండల వ్యాప్తంగా ఆదివారం గణేష్ విగ్రహాల నిమజ్జనం లడ్డూ వేలం నిర్వహించారు. ఉడుమువారిపల్లి గ్రామంలో గణనాథుని లడ్డూ రికార్డు స్థాయిలో రూ. 3,16,000లు పలికింది. అదే గ్రామానికి చెందిన ఆవుల రామకిషోర్ రెడ్డి, సమతారెడ్డి దంపతులు స్వామివారి లడ్డూను దక్కించుకున్నారు.

లడ్డూ దక్కించుకున్న వైఎస్సార్‌సీపీ సర్పంచ్

ఓబులవారిపల్లె : మండల వ్యాప్తంగా ఆదివారం వినాయక నిమజ్జన వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ ఎస్‌పీ జయపాల్ రెడ్డి గణేష్ లడ్డూను రూ. 68 వేలకు దక్కించుకున్నారు.



పెనగలూరు: పి.కొత్తపల్లి వినాయక స్వామి లడ్డూను దక్కించుకున్న విశ్వనాథ రెడ్డి



వీరబల్లి: గణనాథుని లడ్డూతో వెంకటసుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు



నందలూరు: లడ్డూను దక్కించుకున్న గిరిబాబు

కూటమి ప్రభుత్వంతో పోరాటం తప్పదు

- చంద్రబాబు ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం
- నియోజకవర్గ కమిటీల నాయకులతో ఎమ్మెల్యే ఆకేపాటి



మాట్లాడుతున్న ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

రాజంపేట : వైఎస్సార్‌సీపీలో కష్టపడి పనిచేసే వారికి తగిన గుర్తింపు, ప్రాధాన్యత ఉంటుందని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, రాజంపేట శాసన సభ్యుడు ఆకేపాటి అమరనాథ్‌రెడ్డి అన్నారు. ఆకేపాటి ఎస్టేట్‌లో జరిగిన సమావేశంలో రాజంపేట వైఎస్సార్‌సీపీ ప్రధాన కమిటీ, అనుబంధ సంఘాల కమిటీలకు ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు సమష్టిగా కూటమి ప్రభుత్వం కుట్రలు, కుతంత్రాలను ఎదుర్కోవాలన్నారు. 2029లో వైఎస్ జగన్‌ను తిరిగి ముఖ్యమంత్రి చేసుకునేంతవరకు, కూటమి ప్రభుత్వంతో పోరాటం తప్పదన్నారు. వైఎస్సార్ సీపీ అధికారంలోకి రాగానే అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి కార్యకర్తలు, నాయకులకే ప్రాధాన్యత ఇస్తారన్నారు. ఎప్పటికప్పుడు ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు పార్టీ క్యాడర్ సంసిద్ధంగా ఉండాలన్నారు. నూతనంగా నియమితులైన వివిధ అనుబంధ సంఘాల కమిటీలకు చెందిన నేతలు బాధ్యతయుతంగా పార్టీ బలోపేతం కోసం కృషిచేయాల్సి ఉంటుందన్నారు. గ్రామస్థాయి నుంచి మండల, నియోజకవర్గ స్థాయిలో అన్ని కమిటీలను వేయడం దాదాపు పూర్తి కావస్తోందన్నారు. కార్యకర్తలు, నాయకులకు పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని గుర్తుంచుకోవాలన్నారు. కూటమి ప్రభుత్వం పెట్టే తప్పుడు కేసులకు భయపడే క్యాడర్ వైఎస్సార్‌సీపీ క్యాడర్ కాదన్నారు. ఎన్నికల వరకు వైఎస్సార్‌సీపీ ప్రజల పక్షాన నిలబడి కూటమి ప్రభుత్వ తీరుతెన్నులను ఎండగట్టాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ పట్టణ కన్వీనరు కృష్ణారావు, రూరల్ కన్వీనరు దొడ్డిపల్లె భాస్కర్‌రాజు, నాయకులు డీలరు సుబ్బరామిరెడ్డి, పాపినేని విశ్వనాథరెడ్డి, సుబ్బరాజు, దాసరి పెంచలయ్య, దండుగోపి, కళ్యాణ్‌రెడ్డి, గోవిందు బాలకృష్ణ, ఈనాడు శ్రీను, బోయనపల్లె శివయ్యతోపాటు రాజంపేట మండలానికి చెందిన నాయకులు, పట్టణానికి చెందిన నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.

అధికారుల నిర్లక్ష్యంతో డీఎస్సీ అభ్యర్థులకు కష్టాలు

కడప ఎడ్యుకేషన్ : డీఎస్సీ అభ్యర్థులు విద్యాధికారుల చర్యలతో కష్టాలు పడుతున్నారని ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి అన్నారు. సర్టిఫికెట్ వెరిఫికేషన్ ఇతర విషయాలపై జిల్లా స్థాయి అధికారులకు ఏమాత్రం సమాచారం లేదని, ప్రతి విషయం ఉన్నతాధికారుల సూచనలతోనే జరుగుతోందని చెప్పారు. కాల్ లెటర్ల డౌన్‌లోడ్ నుంచి ధ్రువపత్రాల పరిశీలన వరకూ అభ్యర్థులకు సూచనలు లేకపోవడంతో ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా అభ్యర్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలియజేశారు.

రామయ్య సన్నిధిలో ఎమ్మెల్సీ వరుదు కల్యాణి



స్వామివారిని దర్శించుకుని వస్తున్న ఎమ్మెల్సీ

ఒంటిమిట్ట : ఒంటిమిట్ట శ్రీ కోదండరామస్వామి ఆశీస్సులు వైఎస్సార్‌సీపీ అధినేత వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి ఉండాలని ఎమ్మెల్సీ వరుదు కల్యాణి స్వామి వారిని కోరుకున్నారు. ఆదివారం ఆమె శ్రీ కోదండరామస్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అర్చకులు ఆలయ లాంఛనాలతో ఆమెకు స్వాగతం పలికి ఆలయ ప్రదక్షిణ గావించి, గర్భాలయంలోని మూలవిరాట్‌కు ప్రత్యేక పూజలు జరిపించారు. ఆలయ రంగమండపంలో సేదతీరిన ఆమెను అర్చకులు, స్థానిక నాయకులు, మహిళా కార్యకర్తలు ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్సీ వెంట వైఎస్సార్‌సీపీ రాయలసీమ మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జ్ విజయ మనోహరి, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి, మండల అధ్యక్షులు టక్కోలు శివారెడ్డి, ఒంటిమిట్ట సర్పంచ్ కత్తి సుజాత, నరవకాటిపల్లి సర్పంచ్ బ్రహ్మానందరెడ్డి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు దొడ్డపల్లి శ్రీదేవి, నాయకులు రవిరెడ్డి, తుమ్మలపెంట శ్రీనివాసులు, భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ భావాలను పెంపొందింపజేయాలి

రాయచోటి జగదాంబసెంటర్ : సమాజంలో శాస్త్రీయ భావాలను పెంపొందింపజేయాలని జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర కోశాధికారి రాజశేఖర్ రాహుల్ పేర్కొన్నారు. ఆదివారం రాయచోటి పట్టణంలోని వైవీ నాగిరెడ్డి డిగ్రీ కళాశాలలో జేవీవీ జిల్లా మహాసభలను నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన రాజశేఖర్ రాహుల్ మాట్లాడుతూ ప్రభుత్వాల విధాన నిర్ణయాలు శాస్త్ర పరిశోధనలను ప్రోత్సహించడానికి దోహదపడేటట్లు ఉండాలన్నారు. సైన్స్ పట్ల అవగాహన కలిగి ఉంటే మెరుగైన జీవన విధానాన్ని కొనసాగించవచ్చని అన్నారు. అనంతరం జేవీవీ అన్నమయ్య జిల్లా నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా గుజ్జల చక్రపాణి, ప్రధాన కార్యదర్శిగా బాబా ఫక్రుద్దీన్, కోశాధికారిగా మిడిమి జయచంద్రలను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు నాగేశ్వరరావు, మాజీ జిల్లా అధ్యక్షులు ప్రభుచరణ్, ప్రధాన కార్యదర్శి ప్రకాష్‌రెడ్డి, డైట్ అధ్యాపకులు శివభాస్కర్, ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ, జాబీర్, జిల్లా సైన్స్ అధికారి మార్ల ఓబుల్‌రెడ్డి, జేవీవీ సభ్యులు వెంకట ప్రతాప రెడ్డి, లక్ష్మీపతి, రఘునాథరెడ్డి, ఆనందరెడ్డి, లక్ష్మీనారాయణ, రెడ్డిముని, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

కష్టపడే కార్యకర్తలకు సముచిత స్థానం



ఎమ్మెల్యేను శాలువాతో సన్మానిస్తున్న దండు గోపి

రాజంపేట టౌన్ : వైఎస్సార్‌సీపీలో కష్టపడి పనిచేసే వారికి తమ పార్టీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి తప్పక సముచిత స్థానం కల్పిస్తారని ఎమ్మెల్యే ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి తెలిపారు. రాజంపేట పట్టణానికి చెందిన డీసీఎంఎస్ మాజీ చైర్మన్ దండు గోపీ ఎస్సీసెల్ రాష్ట్ర కార్యదర్శిగా నియామకైన సందర్భంగా ఆదివారం ఆయన ఎమ్మెల్యే ఆకేపాటిని కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అమర్‌నాథ్‌రెడ్డి మాట్లాడుతూ దండు గోపి వైఎస్సార్ సీపీ ఆవిర్భావం నుంచి పార్టీకోసం పనిచేస్తున్నాడని చెప్పారు. దండు గోపి మాట్లాడుతూ పార్టీ అధిష్టానం తనపై నమ్మకంతో రాష్ట్రస్థాయిలో చోటు కల్పించిందని, తన బాధ్యతను సమర్థవంతంగా నిర్వర్తించి పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. దళితుల పట్ల కూటమి ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిని ఎండగడతామని పేర్కొన్నారు.

కమ్యూనికేషన్ స్కిల్స్‌తోనే భవిత

కురబలకోట : కమ్యూనికేషన్స్ స్కిల్స్‌ను పెంపొందించుకోవడం ద్వారా ఉజ్వల భవిష్యత్ పొందవచ్చని హైదరాబాదు స్కిల్ జిమ్ ఓపీసీ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్లు లావణ్య రావ్ తెలిపారు. ఆదివారం మిట్స్ లో ఫారెన్ లాంగ్వేజెస్‌పై ఆయన మాట్లాడుతూ బిటెక్ విద్యార్థులు విద్య, ఉపాధి, ఉద్యోగ రంగాల్లో రాణించాలంటే కమ్యూనికేషన్, సాఫ్ట్ స్కిల్స్ కీలకమని పేర్కొన్నారు.

పాస్‌పోర్టు పోయినది

కాకలపల్లి నాగమునీ భర్త కాకలపల్లి వెంకటరమణ అను నేను చిన్నమండెం బస్టాండ్ నుండి రాయచోటి పోవుటకు చిన్న మండెం బస్టాండ్‌లో ఉండగా నా పాస్ పోర్ట్ (నెం. P 8313570) పోయినది. కావున కాకలపల్లి నాగమునీ పేరుగల పాస్ పోర్ట్ ఎవరికైనా దొరికినచో ఈ క్రింది నెంబరుకు తెలియజేయగలరు. ఆధార్ నెం: 428443673023.

సంప్ర : సెల్ :9160186380